28న కబడ్డీ పోటీలకు
జిల్లాస్థాయి ఎంపికలు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 25: జిల్లాస్థాయి పురుషుల కబడ్డీ జట్టును ఈ నెల 28న ఎంపిక చేయనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాచవరంలోని కల్పవన్ వెంచర్‌లో క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 85 కిలోలకు బరువు మించకుండా ఉండాలని, వెంట ఒరిజినల్ ఆధార్‌కార్డ్ తీసుకుని రావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు మార్చి 2, 3, 4వ తేదీల్లో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి
నియామకంపై హర్షం

మెదక్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ):రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకంపై టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్‌దయాళ్‌చారి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు డీజీ శ్రీనివాస్‌శర్మ, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు అశోక్, జర్నలిస్టులపై దాడుల వ్యతిరేక కమిటీ రాష్ట్ర సభ్యుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, కోశాధికారి దేవరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నాగరాజు, ఐజేయూ మాజీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ ఫారుక్‌హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమయ్య హర్షం వ్యక్తం చేశారు.

రాందాస్ చౌరస్తాలో చోరీ

మెదక్‌అర్బన్, ఫిబ్రవరి 25 : బస్‌స్టాప్‌లో చోరీ జరిగిన ఘటన మెదక్ పట్టణంలో ఆదివారం జరిగింది. హవేళీఘనపూర్ మండలం కూచన్‌పల్లికి చెందిన మల్లికార్జున రాణి ఆదివారం ఎల్లారెడ్డి వెళ్లేందుకు మెదక్ డిపో వద్ద దిగింది. చాలా సేపటి తరువాత బస్ రావడంతో బస్సు ఎక్కి బ్యాగ్‌లో పర్సు చూసుకోగా సుమారు 8 తులాల బంగారం కనపడ లేదు. లబోదిబోమంటూ మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

తండ్రికి
తలకొరివి పెట్టిన కూతురు

తండ్రికి తలకొరివి పెట్టిన అభినయశ్రీ

నిజాంపేట, ఫిబ్రవరి 25: అనారోగ్యంతో మృతి చెందిన తండ్రికి కొడుకులు లేకపోవడంతో కూతురే తలకొరివి పెట్టిన ఘటన నిజాంపేటలో ఆదివారం జరిగింది. నిజాంపేటకు చెందిన బండారి దుబ్బరాజయ్య(49) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై ఆదివారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కూతుళ్లు ఉండడంతో చిన్న కుమార్తె అభినయశ్రీ తండ్రికి తలకొరివి పెట్టింది.

PUBLIC NOTICE

This is here by informed to the General Public that, My Client Namely Sri. M. Mallikarjun R/o. Flat No. 201, 2nd floor, Metro Avenue Building, Near Metro Station, Indian Oil Petrol Bunk Backside Miyapur, Hyderabad, Telangana-500019, have paid an advance sale consideration and entered an agreement of sale, from his vendors Namely, Nakka Nagaraju goud and others, land in Sy.No.46, land in Sy.No. 47 and land in Sy.No.48, total admeasuring Ac.18.18 gts. North: Naksha Bata, South: BT Road, East: Dudyalasivaru, West: Sy. No. 47 Part and Sy.No.48 Part, Situated at Gajawada Village, Regode Mandal, Medak District, Telangana. If anybody have any objections/ right/ titles/ claim/ Interests/ etc, regarding the above said property, they may contact the under signed address with all relevant documents within seven days from today otherwise my client will complete the entire sale transactions and registration formalities, and any objections raised thereafter shall not be entertained.

Sd/- **Sri. S.RAJU GOUD, BHASKAR VOGGU**
Advocates
Off. H.No. 6-103/127, Gulmoharpark, Serilingampally, Ranga Reddy District,
Mob: 9849955204

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES

★**రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార** రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

WANTED

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

★**హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి** సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బ్రాహ్మణపల్లిలో పాడైపోయిన గ్రామపంచాయతీ ట్రాక్టర్

ట్రాక్టర్ ట్రాలీనే చెత్తకుండిగా మార్చిన గ్రామస్తులు

పడకేసిన 'పల్లె ప్రగతి'

- మూలనపడిన పంచాయతీ ట్రాక్టర్
- ప్రత్యేక పాలనలో పైసల్ లేవ్
- మరమ్మతులు చేయించలేని స్థితిలో పంచాయతీ కార్యదర్శి
- బ్రాహ్మణపల్లిలో పేరుకుపోతున్న చెత్తాచెదారం
- నిధులున్నా రిపేర్ చేయించని వైనం

గ్రామాలు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్లను అందజేసింది. ప్రతిరోజూ ఉదయాన్నే ట్రాకర్ గల్లిగల్లికి తిరుగుతూ ఇంటింటి నుంచి చెత్త సేకరించి సెక్రిగేషన్ షెడ్డుకు తరలించేవి. దీంతోపాటు హరితహారం మొక్కలను సంరక్షించడానికి ట్యాంకర్‌తో నీళ్లు పట్టేవారు. గ్రామాల్లో పారిశుధ్యం - పచ్చదనం బాగుండేది. ప్రత్యేకాధికారుల పాలనలో నేడు పల్లెల పరిస్థితి దారుణంగా మారింది. పంచాయతీలకు కేటాయించిన ట్రాక్టర్లు మూలనపడ్డాయి. దీంతో పారిశుధ్య పనులకు కష్టంగా మారింది.

నర్సాపూర్, ఫిబ్రవరి 25: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పంచాయతీ ట్రాక్టర్ మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీంతో ఇండ్లలో చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఎక్కడ వేయాలో అర్థం కాక గ్రామస్తులు ఇంటి బయట వేస్తున్నారు. చెత్తను తీసుకెళ్లాలని పంచాయతీ కార్మికులకు చెబితే ట్రాక్టర్ చెడిపోయిందనే సమాధానం వస్తున్నది. ఇక చేసేది ఏమి లేక కొందరు నిలిపిన ట్రాక్టర్ ట్రాలీలోనే చెత్త వేస్తున్నారు. ఈ చెత్తను పారిశుధ్య కార్మికులు తొలిగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది. గ్రామంలోకి ప్రవేశించే మార్గంలోనే కొందరు చెత్త వేయడంతో అపరిశుభ్రంగా తయారైంది. మురుగు కాల్వలు కూడా శుభ్రం చేయడంలేదు. దీంతో ఈగలు, దోమల బెడద పెరిగి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.

పట్టించుకోని అధికారులు

పంచాయతీ సెక్రటరీ, ప్రత్యేకాధికారి (తహసీల్దార్) పట్టించుకోకపోవడంతోనే గ్రామం ఇలా తయారైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ సెక్రటరీ, ప్రత్యేకాధికారి గ్రామంలో పర్యటించడం లేదన్నారు. గ్రామంలో పర్యటిస్తే మా సమస్యలు తెలుస్తాయని వాపోయారు. అధికారులు గ్రామంలోని సమస్యలను గాలికి వదిలేస్తున్నారని మండిపడ్డారు. కొన్ని రోజుల క్రితం గ్రామంలో ఓ వ్యక్తి మృతి చెందగా మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించడానికి పోలీసులు నానా అవస్థలు పడ్డారని తెలిపారు. పంచాయతీ ట్రాక్టర్ చెత్త లోడ్‌తో ఉండడంతో హైడ్రాలిక్ పనిచేయక పోవడంతో మనుషులను పెట్టించి చెత్తను ఖాళీ చేయించే పరిస్థితి నెలకొన్నదన్నారు. పైగా ట్రాక్టర్‌కు లైట్లు రాకపోవడంతో సెల్‌ఫోన్ లైట్‌తో మృతదేహాన్ని నర్సాపూర్ మార్చురీకి తరలించారు. ట్రాక్టర్ మరమ్మతులపై పంచాయతీ సెక్రటరీ, ప్రత్యేకాధికారికి ఫోన్ ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రావడం లేదు. నర్సాపూర్ మండలం కాకుండా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంచాయతీ ట్రాక్టర్లు పనిచేయకా చెత్తాచెదారంతో గ్రామాలు కంపు కొడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాక్టర్ రిపేర్ చేయించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బ్రాహ్మణపల్లి గ్రామానికి వచ్చే దారిలో పేరుకుపోయిన చెత్తాచెదారం

ఆర్థిక బాధ్యతలు అప్పగించలేదు

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిన తర్వాత ఆర్థిక పరమైన బాధ్యతలు మాకు అప్పగించలేదు. స్పెషల్ ఆఫీసర్ అనుమతి లేనిది తాము ఎలాంటి మరమ్మతులు, ఖర్చు పెట్టడానికి వీలులేదు. ట్రాక్టర్ మరమ్మతుల గురించి స్పెషల్ ఆఫీసర్‌కు, ఉన్నతాధికారులకు సమాచారం అందించాను. ఆర్థికంగా మాకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పనులు ఆలస్యం అవుతున్నాయి. పంచాయతీ నిధులు ఉన్నప్పటికీ వాటిని ఖర్చు పెట్టే పవర్ మాకు ఇంకా బదిలీ కాలేదు.

- శ్వేత,
పంచాయతీ కార్యదర్శి, బ్రాహ్మణపల్లి

ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

- మాధవానంద సరస్వతీ స్వామి
- చిట్కుల్‌లో అక్కమ్మ తల్లి ఆలయ 26వ వార్షికోత్సవాలు

చిలిపిచెడ్, ఫిబ్రవరి 25 : ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీస్వామి అన్నారు. చిలిపిచెడ్ మండలం చిట్కుల్ గ్రామంలో అక్కమ్మతల్లి ఆలయ 26వ వార్షికోత్సవాల్లో మాధవానంద సరస్వతీ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అర్చకులు గిరిధారాచారి, నర్సింహులు, రవికుమార్, పండరి పాల్గొన్నారు.

చాముండేశ్వరీ ఆలయంలో భక్తుల రద్దీ

చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులో వెలిసిన చాముండేశ్వరీ ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సమీపంలోని మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి కుంకుమార్చనలు, ఒడిబియ్యం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి ప్రభాకరశర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

ఘనంగా మల్లన్న స్వామి లగ్నం

చిలిపిచెడ్ మండలం చండూర్ గ్రామంలో మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవాన్ని గొల్ల కురుమలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పోతరాజుల విన్యాసాలు, ఒగ్గు కథలు వట్టి చేశారు. కార్యక్రమంలో గొల్లకురుమ సంఘం సభ్యులు మహేందర్, మల్లేశం, గోపాల్, కిష్టయ్య, నాయకులు పాల్గొన్నారు.

శ్రీశైలం తరలిన శివస్వాములు

చిలిపిచెడ్ మండలంలో మండల దీక్షలు పూర్తి చేసుకున్న శివస్వాములు జ్యోతిర్లింగం శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం తరలివెళ్లారు. ఫైజాబాద్ హనుమాన్ ఆలయం నుంచి గురుస్వామి రాజు ఆధ్వర్యంలో శివస్వాములు శ్రీశైలం తరలివెళ్లారు.

మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

మెదక్ రూరల్, ఫిబ్రవరి 25 : మెదక్ మండలం మంబోజిపల్లిలోని కొయ్యగుట్ట మల్లన్నఅలయంలో భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని బోనాలు, ఒడిబియ్యం, రేగు చెట్టు వద్ద భక్తులు పట్నం వేసి బోనం వండి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.



చిలిపిచెడ్ : చండూర్‌లో మల్లన్నస్వామి కల్యాణం

మెదక రూరల్ : మల్లికార్జున స్వామికి పూజలు చేస్తున్నభక్తులు

సమ్మక్క సారలమ్మలకు ఎమ్మెల్యే పూజలు



చిన్నగొట్టిముక్ల సమ్మక్కసారలమ్మ జాతరలో ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట, ఫిబ్రవరి 24 : చిన్నగొట్టిముక్ల పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో వెలిసిన సమ్మక్క సారలమ్మల జాతర ఆదివారంతో ముగిసింది. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, ప్రజాప్రతినిధులు జాతరకు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. వారితో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు వీరేశం, మాజీ సర్పంచ్ బాలమణి సరేందర్, మాజీ ఎంపీటీసీ ఎంపీటీసీ దశరథ, కోఆప్షన్ సభ్యుడు లాయక్, నేతలు యాదాగౌడ్, మహేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో
తూప్రాన్ న్యాయవాదికి చోటు

తూప్రాన్, ఫిబ్రవరి 25 : తూప్రాన్‌కు చెందిన హైకోర్టు న్యాయవాది ఎనరెల్లి వెంకటస్వామికి 'మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు దక్కింది. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం అవార్డును వెంకటస్వామికి అందజేశారు. కరోనా సమయంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు అవార్డు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

వెంకటస్వామికి అవార్డును అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

శివ్వంపేట, ఫిబ్రవరి 25: ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని చండి గ్రామం కమాన్ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గూడూరు గ్రామానికి చెందిన మహ్మద్ హమీద్, మహ్మద్ జావిద్ తండ్రీకొడుకులు. చండి గ్రామంలో చికెన్ షాప్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజులాగే గూడూరు నుంచి చండికి బైక్‌పై వెళ్తుండగా తూప్రాన్ నుంచి నర్సాపూర్ వెళ్తున్న జహీరాబాద్‌కు చెందిన అవినాశ్, స్వామి అతివేగంగా వచ్చి వీరిని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో గూడూరుకు చెందిన తండ్రీకొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైనా చికిత్స కోసం వారిని నర్సాపూర్ దవాఖానకు తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బగలాముఖి వార్షికోత్సవానికి
హరీశ్‌రావుకు ఆహ్వానం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శివ్వంపేట జడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట, ఫిబ్రవరి 25: బగలాముఖి శక్తిపీఠం ప్రథమ వార్షికోత్సవానికి హాజరుకావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆదివారం జడ్పీటీసీ, శక్తిపీఠం ట్రస్టు సభ్యుడు పబ్బమహేశ్‌గుప్తా ఆహ్వాన పత్రిక అందజేశారు. శివ్వంపేటలో ఈ నెల 28, 29 తేదీల్లో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రస్టు సభ్యులు జడ్పీచైర్‌పర్సన్ హేమలతా శేఖర్‌గౌడ్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి తోపాటు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఆయనతో శివ్వంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు పద్మావెంకటేశ్, బాసంపల్లి పోచాగౌడ్, వంజరి కొండల్, ముద్దగల్ల లక్ష్మినర్సయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

చాకరిమెట్లలో
మాజీ ఎమ్మెల్యే పూజలు

శివ్వంపేట, ఫిబ్రవరి 25: ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బీజేపీ నాయకులు రాణి రుద్రమ, మురళీయాదవ్‌తో పలువురు నేతలు చాకరిమెట్లలో ఆదివారం పర్యటించారు. ముందుగా హనుమాన్, సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమణారావు, కౌన్సిలర్ రాజేందర్, నేతలు రవి, ఆంజనేయులుగౌడ్, అశోక్, భిక్షపతి, శేఖర్, శ్రీధర్‌గౌడ్, సుదర్శన్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, వినోద, భాస్కర్, శంకర్, మహేశ్, కిశోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి మంచినీరు అవసరం

నర్సాపూర్‌లో హోమ్ డెలివరీ వాహనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

★ **ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

నర్సాపూర్, ఫిబ్రవరి 25 : ఆరోగ్యానికి మంచినీరు ఎంతో అవసరమని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో సునీతమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆక్వా నేచురల్ మినరల్ వాటర్ హోమ్ డెలివరీ వాహనాలను ఎమ్మెల్యే ప్రారంభోత్సవాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సంస్థ తక్కువ ధరకే మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

'ఆవాసం' సంస్కారాన్ని నేర్పిస్తుంది

సమావేశంలో మాట్లాడుతున్న జీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి

- ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ శ్రీధర్‌జీ, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

రామాయంపేట, ఫిబ్రవరి 25: ఆవాసం విద్యార్థులకు సంస్కారంతోపాటు చదువును నేర్పుతుందని ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ శ్రీధర్‌జీ, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామాయంపేటలోని వివేకానంద ఆవాస విద్యాలయం 18వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యం, సేవాభారతి సంఘటన కార్యదర్శి వాసుజీ, పండరీనాథ్, పడకంటి సంఘమేశ్వర్, నవాత్ సురేశ్, శీలం లింగారెడ్డి, సాంగని యాదగిరి, శీలం మల్లారెడ్డి, ఏలూరి రవీందర్, నక్క భిక్షపతి, లక్ష్మణ్ యాదవ్, పుట్టి మల్లేశం, ముత్యాలు, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, నవాత్ కిరణ్ ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

దైవ సందేశం చేస్తున్న ప్రైసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 25: మెదక్ చర్చికి భక్తులు, పర్యాటకులు ఆదివారం పెద్ద ఎత్తున తరలిరావడంతో చర్చి ప్రాంగణం కిటకిటలాడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు ఆలపించిన యేసయ్య భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. చర్చి ప్రైసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య భక్తులనుద్దేశించి దైవ సందేశం వినిపించారు. భక్తులు యేసయ్యకు మొక్కులు తీర్చుకుని, చర్చి పరిసర ప్రాంతాల్లో వంటావార్పు చేసుకున్నారు. ప్రార్థనల్లో పాస్టర్లు డేవిడ్, శ్రీనివాస్, జైపాల్, సువర్ణ, చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, శాంసన్ సం దీప్, ప్రాంక్ జాన్సన్, నోబుల్‌సన్, సువన్‌డగ్లస్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి

బహుమతులు అందజేస్తున్న సీఐ వెంకటేశ్

రామాయంపేట, ఫిబ్రవరి 25 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని రామాయంపేట సీఐ వెంకటేశ్ అన్నారు. ఆదివారం రామాయంపేటలోని ఫంక్షన్ హాల్‌లో స్నేహ కళాశాల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్నేహ కళశాలల వ్యవస్థాపకులు వలిశెట్టి సత్యనారాయణ, ఎస్సై రంజిత్, ప్రిన్సిపాల్ వీఎన్ చారి, అధ్యాపకులు ఉన్నారు.

ఫేర్‌వెల్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా: (1). M/s. కృష్ణ ప్లైవుడ్ (యజమాని: శ్రీ భాగేశ్వర్ నాయక్), సర్వే నం. 67AA, కుచారం ఇండస్ట్రియల్ ఏరియా, జీడిపల్లి గ్రామం, తూప్రాన్ మండలం, హైదరాబాద్, తెలంగాణ-502336. **యజమాని : (2) శ్రీ భాగేశ్వర్ నాయక్,** తండ్రి **కీర్తన్ చందర్ నాయక్,** 2-48/D, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మెదక్-501401, తెలంగాణ. **గ్యారంటారు : 3) శ్రీ నాగ వెంకట సుబ్బారాయుడు ఈరంకి,** తండ్రి **నరసింహమూర్తి ఈరంకి,** ప్లాట్ నం. 77, ప్లాట్ నం. 102, శ్రీ సాయి నిలయం, జయానగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, తెలంగాణ.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31.01.2024 నాటికి **రూ. 19,15,595.15** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులు.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

శ్రీ భాగేశ్వర్ నాయక్కు చెందిన రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా: తూప్రాన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా: మెదక్, ZP మెదక్, M.P. తూప్రాన్, GP జీడిపల్లి పరిధిలో మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం, జీడిపల్లి గ్రామం వద్దగల మెట్ట భూమి, ఎ.1.20 గుంటలు (ఎ.3.27 గుంటల మొత్తంలో) విస్తీర్ణం, సర్వే నం. 67/A కలిగిన భూమి మరియు ఇండస్ట్రియల్ బిల్డింగ్ యావత్తూ (SRO తూప్రాన్ పరిధిలో సేల్ డీడ్ నం. 1519/2012, తేది: 19-10-2012 ప్రకారం) మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఉషా రాణి భూమి, దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు: క్లాసిక్ ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, పడమర: విక్రయదారుల భూమి.

గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.734973, 78.469710

రిజర్వు ధర : రూ. 1,97,10,000/- బయానా :రూ. 19,71,000/- బిడ్ పెంపుదల : రూ. 2,00,000/-

తదుపరి వివరాలకు సంప్రదించండి: 8331904430

ఇ-వేలం తేది మరియు సమయం: 14.03.2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల అవలమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com

బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: వేలం సమయం వరకు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 02.03.2024న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు https:"www.unionbankofindia.co.in, https:"www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: https:"www.mstcecommerce.com/auction